# తెలిసిన విలువలు

**శ్యామల**



**ఆ కవరు అందుకుంటుంటే చేతులు వణికాయి నాకు. ఏదో జంకు, మరేదో ఆతుత, అన్నిటికీ మించి సంతోషం... గుండె వేగంగా కొట్టుకుంటుంటే "థాంక్యూ సిస్టర్" అంటూ కవరు తీసుకున్నాను.**

అది 'నన్స్' ఆధ్వర్యంలో నడపబడుతున్న మిషనరీ కళాశాల. నేను ఆ కాలేజీలోనే పి యు సి., బి. ఎ. చదివాను. బి. ఎ. రిజల్ట్సు వస్తూనే అక్కడే ట్యూటర్ ఉద్యోగం దొరికింది. నా మొదటి జీతం అందుకుంటున్నాను ఆనాడు.

'సిస్టర్' చూపిన చోట స్టాంపుపైన సంతకం చేస్తుంటే వణుకు తగ్గి, జంకు పోయి, కొంచెం గర్వం, తృప్తి కలిగాయి. నేను సంపాదనా పరురాలిని అయ్యాను! అంతలో అటుగా వచ్చారు 'మదర్ ప్రిన్సిపాల్'.

''జీతం తీసుకుంటున్నావా, అపర్ణా! కంగ్రాచులేషన్స్'' అన్నారు నవ్వుతూ.

''థాంక్యూ మదర్'' సిగ్గుపడుతూ అన్నాను.

''ఈ జీతం కోసం నీ తల్లితండ్రులు ఎదురుచూస్తూ ఉంటారు. వాళ్ళను సంతోష పెట్టటం నీ విధి.''

''నాకు తెలుసు మదర్. నామీది అభిమానంతో మీరు ఈ విధంగా వెంటనే ఉద్యోగం ఇవ్వటం నేనెన్నడూ మరువలేను'' నా కృతజ్ఞత తెలుపుకున్నాను.

''నో, దటీజ్ నాట్ రైట్. నీకు ఫస్ట్ క్లాస్ వచ్చింది. వచ్చిన అప్లికేషన్స్ అన్నింటిలోను ఎక్కువ మెరిట్ ఉంది. అందువలన జాబ్ వచ్చింది. అంతే!'' అన్నారు. అంతలో మరెవరో వచ్చి మాట్లాడిస్తే వారితో సంభాషణలో పడిపోయారు.


నేను స్టాఫ్‌రూమ్ చేరుకున్నాను.

అక్కడున్న వాళ్లంతా మొన్న మొన్నటి దాకా నాకు ఉపాధ్యాయినులు. ఇప్పుడు కొలీగ్స్. అక్కడ కూర్చోవాలంటే నాకు యింకా మొహమాటం పోలేదు అప్పుడే అందరూ జీతాలు అందుకొని వస్తున్నారు. స్టాఫ్‌రూమ్ హుషారుగా కబుర్లతో కళకళలాడుతూ ఉన్నది.

''అదిగో, వచ్చేశాడు!'' కరుణగారి స్వరం విని తలుపువైపు చూశాను. పంచ కట్టుకున్న నలభై ఏళ్ళ వ్యక్తి, అతని ప్రక్కనే తలపైన మూట పెట్టుకొని మరొక కుర్రాడు లోనికి వచ్చారు కరుణగారు — ''మంచి రోజునే వచ్చావు, జీతాలరోజు!'' అన్నారు నవ్వుతూ. అతను గది మధ్యలోని పెద్ద టేబిల్ పైన మూటను ఉంచి విప్ప సాగాడు. అందరూ అతనిచుట్టూ గుమిగూడారు.

అతడు ధర్మవరం నించి పట్టుచీరలు అమ్మకానికి తీసుకువచ్చాడు కరుణగారి కుటుంబానికి చాలా కాలంగా పరిచితుడు. ఆవిడ తరచు కట్టుకొనే సన్నంచు పట్టు చీరలు సింపుల్‌గా, అందంగా ఉండటమే కాక చాలా సరసమైన ధరలకు ఉండటం వలన, ఫ్రెండ్స్ అంతా ఆ పట్టుచీరల వ్యాపారి గురించి అడుగుతూ ఉన్నారు. దానితో ఈసారి ఈ ఊరు వచ్చినపుడు కాలేజీకి రమ్మని చెప్పారు ఆతనికి. అదీ అతని రాకకు కారణం.

మూటలోంచి అతడు చీరలు తీస్తుంటే విప్పారిన కళ్ళతో సంభ్రమంగా చూస్తూ ఉండిపోయాను. ఎన్నెన్ని రంగులు! ఎంత అందంగా ఉన్నాయి!! లేత నీలపు చీర సాయంకాలపు మబ్బులని, చల్లని గాలుల్ని గుర్తు తెస్తోంది. రోజారంగు చీర గులాబీ పూల సౌకుమార్యాన్నంతా తానే పుణికిపుచ్చుకుందా అన్పట్లున్నది. ఓహ్, ఆ ఊదా చీర ఎంత గ్రాండ్‌గా ఉన్నదో — ఎంతటి వారినయినా తన కనుసన్నలలో నిలపగలిగే మహారాణి కట్టవలసిన చీర! ఆ చీర—అక్కడకూడా చిన్న జరీపూలు — అప్పుడే విచ్చిన అరమందారాలు తలపుకు వస్తున్నాయి గళ్ళు, గీతలు, చుక్కలు, పూలు, హరివిల్లు రంగులు, సన్న అంచులు, పెద్ద పమిటలు — ఎన్నిరకాలు. అదిగో ఆ చందనం రంగుచీర ... మ పులు




# తెలిసిన విలువలు

ఆ చీరపై నించి మరల్చలేకపోయాను. రెండు జరీగీతలు అంచుగా ఉన్నాయి ఆ చీరకు. అది నేను కట్టుకుంటే... పెళ్లి కూతుర్లా ఉంటానేమో ... నా ఆలోచనకు నాకే సిగ్గు కలిగింది !

అంతా చీరలు చూస్తున్నారు ... ధరలు అడుగుతున్నారు... బేరాలు చేస్తున్నారు... ఏరుకుంటున్నారు వందరూపాయిల్లో పట్టు చీరలు దొరకటం ఈ రోజుల్లో అసాధారణమే. నేరుగా ధర్మవరం నించి రావటం, స్టోరు అద్దె మొదలైన ఖర్చులు లేకపోవటం, గుత్తగా చాలా చీరలు అమ్మే అవకాశం రావటం – ఆ వ్యాపారి ధరలు తగ్గించి ఇవ్వ గలుగుతున్నాడు. ఆ అవకాశాన్ని ఎవరూ వృధా పోనివ్వటం లేదు. ''ఎంత చూసినా, ఎంత నేర్చినా, ఎంత వారలయినా కాంతలు చీరల దాసులే'' – శకుంతలగారు రాగం తీయ టంతో అంతా ఫకాలున నవ్వారు.

చందనం రంగుచీర చేతిలోనికి తీసు కున్నాను, మెత్తగా ఉంది. కొద్దిగా విప్పి చూశాను, అందంగా ఉంది. చేతి మీద వేసుకుంటే నా పచ్చని వర్ణం మరింత కొట్టు వచ్చినట్లు కనబడింది. వేణు శలవలకు యింటికి వచ్చినపుడు ఈ చీర కట్టుకొని ఎదురయితే ఏమంటాడో – ? ''అపర్ణ, నా బి. ఇ. అయిపోయేదాకా వెయిట్ చేయాలా మన పెళ్లికి ? ఇప్పుడే చేసుకుం దాం !'' అంటాడేమో ... నాకు తెలుసు అతని కొంటెతనం ... పెదవులపై విరిసిన నవ్వు నలుగురికీ కనబడకుండా తల దించు కున్నాను. నా ఒళ్లోపడి ఉంది చందనం రంగుచీర. అక్కడక్కడా ఉన్న ఆకుపచ్చరంగు 'బుటా'లు సన్నగా నవ్వుతున్నట్టున్నాయి. అన్నయ్య పెళ్లికి ఈ చీర కట్టుకుంటే ఎలా ఉంటుందో...అన్నయ్య కళ్లార్పకుండా తననే చూస్తాడు కాస్సేపు ... ''ఎంత బాగున్నావే ఈ చీరలో'' అంటాడు ఆప్యాయంగా ''అన్నయ్యా, నీ ఉద్యోగం పర్మనెంట్ అయ్యేదెప్పుడో, నీవు పెళ్లి చేసుకునేదెప్పుడో'' అన్నాను మనసులోనే.

కాలేజీలో ఏదైనా ఫంక్షన్ జరిగినపుడు ఈ పట్టుచీర కట్టుకుంటే ఎంత హుందాగా ఉంటుందో...మదర్ ప్రిన్సిపల్ 'ఓట్ ఆఫ్ థాంక్స్' వంటివి చెప్పటానికి నన్ను స్టేజ్

వీక్కమంటే పదిమంది ముందర ఈ చీర ఎంత గొప్పగా ఉంటుందో...ఇంటికి రాగానే అమ్మ దిష్టి తీయదూ-!?

"సరిగ్గా వంద రూపాయలమ్మా, మీకు చాలా బాగుంటుంది, తీసుకోండి!" వ్యాపారి మాటలతో కలల్లోనించి బయట పడ్డాను. నాకే చెప్తున్నాడతను.

"ఊఁ" అన్నాను అన్యమనస్కంగా.

"ఈ చీర ధర ఎంత ?" మరొకరెవరో ప్రశ్నించటంతో అటు తిరిగాడతను.

పర్స్‌లో ఇందాకనే అందుకున్న జీతం — మూడు పచ్చనోట్లు — ఉన్నాయి. వాటిల్లో ఒకటి ఇస్తే, ఈ చీర నాదవుతుంది. నా చీరను ఊహల్లోనే మెచ్చుకుంటున్న వేణు, అన్నయ్య, అమ్మ, కాలేజీ బృందం అంతా అగుపడ్డారు... అంతలోనే మనసులో మరో మూల ఈ డబ్బుకోసం ఎదురు చూస్తున్న ఇంటి అవసరాలని చేసిన అప్పులన్నీ నెలకి కొంత చొప్పున నా జీతంతో తీర్చాలని అమ్మ, నాన్నల ఆలోచన స్కూల్ ఫైనల్‌తోనే చదువు మాన్పించాలని అమ్మ అనుకుంటే, నా మార్కులు చూసి మురిసిపోయిన నాన్న "ఎంత అవస్థయినా నువ్వు కోరుకున్న చదువు చెప్పిస్తానమ్మా" అన్నారు. ఉన్న నాలుగు గదుల యింటిలోను రెండు గదులు అద్దెకి ఇచ్చింది అమ్మ, తమ్ముడు, చెల్లి నేను బి.ఏ. పాసయిన రోజున ఎంత సంతోషించారు! నాకు ఉద్యోగం వచ్చిన రోజున అన్నయ్య ఎంత గర్వపడ్డాడు! ఆ రోజు వేణు ఏమన్నాడు- "అపర్ణా, నీ జీవితం అంతా ఇలాగే కోరుకున్నవన్నీ పొందుతూ జయప్రదంగా గడిచిపోవాలి!" వేణు నన్ను ప్రేమిస్తున్నది నేను కట్టబోయే పట్టుచీర వలనకాదు. ఏ చీర కట్టినా అతనికి అందంగానే అగుపిస్తాను! అన్నయ్య ఎప్పుడూ మెచ్చుకొనేది నా సింప్లిసిటీని చూసి కాదూ ? మదర్ ప్రిన్సిపల్ మీటింగ్స్‌లో ప్రసంగించమనేది నేను చక్కగా మాట్లాడగలను కనక — ఇస్త్రీ చేసిన ఏ వాయిల్ చీర కట్టుకున్నా హుందాగా ఉండక పోను! అన్నయ్యకి పర్మనెంట్ జాబ్ దొరకాలి... వేణు చదువు పూర్తికావాలి ... అంతవరకు ఈ సంపాదన నాదికాదు, నా కుటుంబానిదే ... ఈ ఆలోచన నాకు ఎంతో తృప్తి నివ్వగా చీర పక్కన పడేసి రాయవలసిన నోట్సు చేతికి తీసుకున్నాను. చీర సంగతే మర్చిపోయి నోట్సులో నిమగ్నమయిన నేను —

"అపర్ణా!" ఎవరోపిలవటంతో తలెత్తాను ఎకనామిక్స్ లెక్చరర్ సరస్వతిగారు!

"అంతా చీరలు తీసుకున్నారోయ్, నీవే మిగిలావు!"

"నేను తీసుకోకపోతే ఈవిడకి ఏం కష్టం-?" కోపగించుకున్నాను లోపలే.,

"నేను తీసుకోదలుచుకోలేదండీ" నవ్వుతూ చెప్పాను.

"ఏందుకని?" ఆశ్చర్యంగా చూశారు సుమిత్రగారు. "ఏవీ నచ్చలేదా?"

ఏం జవాబివ్వాలో నాకు తోచలేదు.

కమలగారు అన్నారు "నీ స్వంతసంపాదన




నీకు బొత్తిగా బుర్ర లేదు శోభా! అంతర్జాతీయ మహిళా సంవత్సరమని ఆఫీసర్ దగ్గర అధికారం చెలాయిస్తారా ఎవరేనా — మొగుడి దగ్గర చెలాయిస్తారు కాని ...... ఇప్పుడు ఉద్యోగం పోయిందని విచారిస్తే ఏం లాభం !!

అందుకున్నావు ఈ రోజే! ఎందుకు యింకా సంకోచం ?"

"మనం చిన్నవాళ్ళుగా ఉండేది కొద్ది కాలమేనండీ! ఇప్పుడే సరదాలన్నీ తీర్చుకోవాలి. పెళ్ళి, సంసారం మీదపడ్డాక అన్నీబాధ్యతలే" క్రొత్తగా జాబ్‌లో చేరిన సరోజ సలహా యిచ్చింది.

నా బాధ్యతలు వీళ్లకు ఎలా తెలుస్తాయి? స్నేహంగా మాట్లాడుతున్నా మనుకుంటున్నారేకాని, నన్ను ఇరకాటంలో పెడుతున్న సంగతి గ్రహించరేమిటి?

చీరల వ్యాపారి డబ్బు లెక్కపెట్టుకుంటున్నాడు. అతనితో వచ్చిన కుర్రవాడు మిగిలిన చీరలు మడత పెట్టి, బొత్తి పెడుతున్నాడు. చందనం రంగుచీర మూటలో పెట్టబోతూ ఉంటే తలెత్తిన వ్యాపారి - "ఆ చీర ఈ అమ్మగారు తీసుకుంటారు. ఇవతలే ఉంచు" అన్నాడు.

'వద్దు' అన్నాను చటుక్కున. తమాషా ఏమిటంటే, ఆ మాట అనేందుకు తటపటాయించిన నేను తీరా ఆ మాట అనేసరికి నలుగురూ చూసిన ఆశ్చర్యపు చూపులకు బాధ పడలేదు సరికదా, చీరలతోనే మనుష్యుల విలువలు కట్టే వాళ్ళు ఏమనుకుంటె నాకేం లనిపించింది. పై ఆడంబరాలకు విలువ యివ్వనివాళ్ళు ఎలాగా నేను కొన్నదీ, లేనిదీ పట్టించుకోరు వాళ్లే నాకు కావలసిన వాళ్ళు సడెన్‌గా దాదాపు నాలుగేళ్ళ క్రితం జరిగిన ఓ సంఘటన మనస్సులో మెదిలింది.

నేను కాలేజీలో చేరిన క్రొత్తల్లో జరిగింది ఆ సంఘటన. నా చదువు వలన ఖర్చు పెరగటంతో ఎంతో పొదుపుగా సంసారం గడుపుకువస్తున్నారు అమ్మ, నాన్న. ఇంటికి, కాలేజీకి మధ్య రెండుమైళ్ళ దూరం ఉంది. నడిచి వెళ్ళగలనని ఎంత చెప్పినా వినక ఏదో విధంగా కూరలోనో, మజ్జిగలోనో పొదుపుచేసి, బస్‌కి రోజూ చిల్లర యిచ్చేది అమ్మ. తరచు బస్‌లో వెళ్ళినా, టైమ్ ఉన్న రోజుల్లో నడిచివెళ్ళేదాన్ని అమ్మ బాధపడుతుందని ఇంట్లో మాత్రం ఆ విషయం చెప్పేదాన్నికాదు. ఆరోజు ఉదయం చెల్లికి కాస్త జ్వరం వచ్చింది. నాన్న హాస్పిటల్‌కి వెళ్ళటానికి సిద్ధపడుతున్నారు తమ్ముడు మరాట్నే కల్లా ఫీజు కట్టాలని అమ్మకి చెప్తున్నాడు "వెళ్ళొస్తానమ్మా" అని అమ్మతో చెప్పి బయటపడ్డాను. బస్ కొరకు ఎదురుచూస్తూ రోజూ కాలెజీకి పెన్ వగైరా పెటి తీసుకు వెళ్లే చిన్న బాక్స్‌తీసి, దానిలోని చిల్లర అంతా లెక్కపెట్టాను రూపాయో, రెండో ఉంటుందనుకున్న దానికి సరిగా పదిరూపాయలు ఉంది! నా ఆశ్చర్యానికి అంతులేదు. పదిరూపాయలు! నెలాఖరు రోజులవి చెల్లి జ్వరానికి ఈ డబ్బుతో మందు కొనవచ్చు. లేక, మందుకి డబ్బు నాన్నవద్ద ఉంటే, తమ్ముడి ఫీజయినా కట్టవచ్చు అదీకాకపోతే, ప్రొద్దున డబ్బాలో బియ్యం అడుగుకి ఉండటం చూశాను. నాలుగయిదు కిలోల బియ్యం కొన్నా, ఫస్ దాకా అందరం కడుపునిండా భోజనం చేయవచ్చు అప్పటికే నాలుగుపొర్లు చిరిగిన జాకెట్‌ని రాత్రి తిరిగి అమ్మ కుట్టు

కూటున్న దృశ్యం కళ్లముందు కదిలి, కళ్లలో గిరున నీళ్లు తిరిగాయి. అమ్మకి రెండు జాకెట్ గుడ్డలు కొంటేసరి.

ఆలోచనల్లోనే బస్ ఎక్కాను. ఒట్టే జనంలేరు. కండక్టర్‌ని అడిగి చిల్లర అంతా యిచ్చి పది రూపాయలనోటు పుచ్చుకున్నాను. సాయంత్రం యింటికి వెళ్లగానే అమ్మకి ఈ డబ్బు యివ్వాలి. అమ్మ ముఖంలోని విస్మయాన్ని, ఆనందాన్ని చూసి కిలకిలా నవ్వాలి. తేలికయిన మనసుతో ఊహల్లో తేలిపోతూ కాలేజీ చేరుకున్నాను రకరకాల దుస్తులతో, అలంకరణలో అమ్మాయిలంతా కబుర్లతో, నవ్వుల పువ్వులు విరజిమ్ముతూ, రంగు




"నా పంట నాట్యమాడుతూంది...
జై కిసాన్ ఎరువుల నుండి
వచ్చు ధనలాభం చూస్తూ!"

"నేను నా భూమికి తగిన మోతాదులో జై కిసాన్ ఎరువులను వేస్తాను. దీనివల్ల భూమి నాకత్యధిక పంటలనిస్తుంది! వివిధ భూములకు, పంటలకు అనువైన అత్యధిక పోషక ఆహారం జై కిసాన్ ఎరువులందున్నది. ఇవి "జై కిసాన్" చిహ్నం గల ప్రకాశవంతమైన పసుపు రంగు జువారి షాపులలో సులభంగా దొరుకును".

**జై కిసాన్...యూరియా, యూరంఫాస్, సంపూర్ణ
అధిక దిగబడులకు, అధిక లాభాలకు
అత్యంత శక్తివంతమైన ఎరువులు**




JAI KISAAN

**జువారి అగ్రో కెమికల్స్ లిమిటెడ్, గోవా**
ప్రాంతీయ విక్రయ కార్యాలయాలు—
కర్నూలు, సికింద్రాబాదు, పంజిం, బెంగళూరు, హుబ్లి, నాగపూరు, పూనా.

లింటాస్ ZUA.47-140 TL

రంగుల సీతాకోక చిలుకల్ని గుర్తుకితెస్తూ తిరుగుతున్నారు. జీవితపు లోతులు తెలియవు వీళ్ళకి! సరదాకి, కాలక్షేపానికి వస్తారు ఇక్కడికి! గలగలా పారే సెలయేర్లవలె ఉత్సాహంగా అగుపడ్తూ, చలాకీగా తిరుగుతూ, బంగారు కలలలో సామ్రాజ్యాలనే ఏలుతున్న ఈ పిల్లలను చూస్తుంటే – నాలోని ఆలోచనలు, నా బాధ్యతలు మరింత భారమని పించాయి. పెదవి విరిచి మా క్లాస్‌రూమ్ లోనికి నడిచాను.

ఇంకా బెల్ అవలేదు స్టూడెంట్స్ యూనియన్ ప్రెసిడెంట్ మంజుల నా క్లాస్ మేట్స్‌తో ఏదో మాట్లాడుతున్నది. నన్ను చూస్తూనే "హల్లో, అపర్ణా" అని పలకరించింది. సమాధానంగా చిన్నగా నవ్వి నా డెస్క్‌లో పుస్తకాలు పడేస్తుంటే– "అపర్ణా, బంగ్లాదేశ్ 'రెఫ్యూజీస్' కోసం విరాళాలు సేకరిస్తున్నాం. అంతా వీలయినంత ఇస్తున్నారు. నీవూ ఇస్తావుకదూ?" అంది. అందమైన నైలెక్స్ చీరలో మరింత అందంగా మెరిసిపోతున్న మంజుల అడిగితే ఎవరూ కాదనటంలేదు. శుభ "నా పేరుకి 15 రూపాయలు రాసుకో" అంది. గీత "నేనూ అంతే!" అంది. "నేను 20 ఇస్తాను మంజులా" అని వకుళ అంటే, రాణి "పది వాల్లేవోయ్ నా పేరుతో" అంది

మంజుల చకచకా పేర్లు, మొత్తాలు రాసేస్తోంది. "నీవో, అపర్ణా?" అన్నట్లు నావైపు చూసింది. అంతలోనే నా పేద దుస్తులలో ఏదో చదివినట్లు "నీ పేర అయిదు రూపాయలు రాయనా?" అంది. తల కొట్టేసినట్లయింది నాకు. పది రూపాయలకు తక్కువ ఇచ్చినవారే లేరు అక్కడ. అయిదు రూపాయలు కూడా ఇచ్చుకోలేనిదాన్ని నేను! సడెన్‌గా "ఈ పది తీసుకో" అంటూ బాక్స్ తీసి ఆ నోటు మంజుల చేతిలో పెట్టాను.

"థాంక్స్" అంటూ నా పేరు కూడా రాసుకొని వెళ్ళిపోయింది మంజుల.

సాయంత్రం నీరసంగా ఇల్లుచేరిన నాతో, "పాపకి జ్వరం ఎక్కువయిందే అమ్మాయ్! మందుకి డబ్బు ఎవరినయినా అడిగితెస్తానని వెళ్లారు మీ నాన్న పొద్దునగా. ఇంకా రాలేదు" అంది అమ్మ. గుండె మెలిపెట్టి నట్లే అయింది నాకు. రాత్రి నాకు, తమ్ముడికి గిన్నె అడుగున ఉన్న అన్నం చెరికాస్త పెడుతుంటే ముద్ద గొంతు దిగలేదు నాకు "ఎందుకో ఆకలిలేదురా! ఈ అన్నం కూడా నువ్వే తినేసెయ్!" అంటూ లేచిపోయాను. నలుగురిలో నగుబాటవుతానేమోనని, చేతకాని ఆడంబరానికిపోయి, 'వ్యానిటీ'తో నేను చేసిన దేమిటి? ఆ రాత్రి నిద్దే పట్టలేదు

... అదంతా జ్ఞాపకం వచ్చింది ఈనాడు. మిగిలిన చీరలు తీసుకుని వెళ్లిపోతున్నాడు చీరల వ్యాపారి పుస్తకాలు తీసుకొని లైబ్రరీ వైపు నడుస్తూ అనుకున్నాను – నాకు యిష్టంలేని పని నలుగురిలో గొప్పకోసం నేను చేయ(లే)ను! నేనూ కొంత ఎదిగాను! నాకూ విలువలు తెలిశాయి!

# ప్రశ్నావళి

## కె. రామలక్ష్మి

బి. ఎస్. ఆర్. కోనాపురం

ఆడువారి ఆఖరు అస్త్రం కన్నీరన్నారుకదా, మరి లోలి అస్త్రం ఏమిటండీ?

వోర చూపు!

ఎస్. ఎస్. ఆర్. విశాఖపట్నం

మనిషికి పెన్నిధి ఏది?

ప్రేమే మనిషికి పెన్నిధి. అది ఇచ్చి పుచ్చుకోవడంవల్ల ఇంకా విలువ పెరుగుతుంది.

కె. బిహెచ్. ఆర్. హైదరాబాదు

ఏమండీ స్త్రీ, పురుషుణ్ని బేషరతుగా నమ్ముతుంది ఎందుకండి?

నమ్మిక ప్రాతిపదికగా లేకుండా ప్రేమకు పునాదులు ఎలా వేస్తారు?

ఈ కలియుగంలో చూడటానికి కంటికి ఇంపుగా వుండి, హృదయాన్ని స్పందింప చేసే సంస్కారం జీవితాన్ని ధైర్యంగా ఎదుర్కొగల సాహసం వున్న ఆడపిల్లలు వున్నారా?

ఉంటారు— మగవాళ్లూ కూడా ఉంటే— అసలలాంటి మగపిల్లల కోసంకదా కన్యాలోకం ఎదురు చూస్తూంది?

ఎ. వి. ఎస్. బి. హైదరాబాదు

మన పవిత్ర భారతదేశంలో స్త్రీ ఎలా ఉండాలి? చూడగానే గౌరవం ఇనుమడించేలా ఉండాలి. కాని నాగరికతా వ్యామోహంలో పడి...

పవిత్రత చూసే వాళ్ల మనస్సులో ఉండాలి శ్రీధరబాబూ. దేవాలయాలు చూడండి మన ఘనత వహించిన కుడ్య చిత్రాలు, శిలలు శిథిలావస్థలో ఉన్న పురాతన కట్టడాలు ఎక్కడ చూసినా స్త్రీమూర్తిని ఎలా చిత్రించారు— నిండైన స్త్రీమూర్తిగానే చిత్రించారు. వాటి నెలా గౌరవిస్తున్నారు వీరు. మారుతున్న సమాజంతో మారుతున్న నాగరికతకినాడు అంచనా కట్టాలని తాపత్రయపడ్డం కంటే— వృథాయాతన ఉండదు.. దేశం— ప్రాంతం— కాలం— వీటితో పాటు మారే వేషధారణ చూసి స్త్రీ పతనం అయిపోతోందని వాపోవడం— గాలిని చూసి భయపడ్డం లాంటిదే— దెయ్యమని.

కె. వి. ఆర్. పాయకరావుపేట

విద్యార్థులు రాజకీయ విషయాలలో పాల్గొనడం మంచిదా కాదా!

విద్యార్థులకు రాజకీయ పరిజ్ఞానం కావాలి. చుట్టూ వాతావరణం తెలుసుకునే ఇంగితం వుండాలి. రాజకీయాలలో యాక్టివ్‌గా పాల్గొనడంవల్ల రాజకీయవేత్తలకు ప్రయోజనం కాని విద్యార్థిలోకానికికాదు. ఇన్ని ఉద్యమాలు చూసిన ఆంధ్రరాష్ట్రంలో ఎంతమంది విద్యార్థులు పైకి రంగ ప్రవేశం చేశారు. రాజకీయ నాయకులకు గుంపులు కావలసినప్పుడు విద్యార్థులని ప్రోత్సాహపెట్టడం, అవసరం తీరగానే— క్రమ శిక్షణ, చదువు సంధ్యలు అంటూ వల్లె వేయడం— జరుగుతున్న చరిత్రేకదా. ఇది ముందు విద్యార్థిలోకం గ్రహించవలసినది.

ఎస్. వి. ఆర్; వై. యు. ఆగ్ బాపట్ల

'సుఖదుఃఖాలు' అనే సినిమాలో 'ఇది మల్లెలవేళ అనీ' అనే చక్కనిపాటలో— చివర 'ద్వారానికి తారామణిహారం, హారతి వెన్నెల కర్పూరం, మోసం ద్వేషం లేని సీమలో మొగసాలనిలిచే నీ మందారం' దీనికర్థం ఏమిటి?

ఇది మల్లెలవేళనీ, తెలియని ఆ కోయిలముందే కూసి (కనువుయాసింది) మోసం ద్వేషం లేనిసీమలో ద్వా. . గా నిలిచిందని కవిభావన అని నే ననుకొని యున్నాళ్లు ఆ పాట ఆనందించాను. ఇప్పుడు అనవసరంగా అనుమానాలు రేకెత్తించారు. కవిగారిని కలుసుకుని—తెలుసుకు రావాలి!

పి ఆర్ తిరుపతి

ఆడవాళ్లు కుతూహలంతోనూ, మగవాడు అలసటతోనూ పెళ్లిచేసుకుని చివరకు విసుగెత్తి పోతారు అని ఒక రచయిత నుడివారు

ఆడది తోడుకోసం మగవాడు సుఖం కోసం పెళ్ళాడుతారన్నది నిజం.

కె. ఎస్ వి. ఆర్. తిరుపతి

జీవిత రహస్యాలు ఆయిన వాళ్లవి అర్థం చేసుకోవడం సాధ్యమా?

సాధ్యమే— ఇష్టమూ సానుభూతి వుంటే గొప్పించి జీవిత రహస్యాలు కళ్లకి కన్పించవు.

ఏపనైనా విజయవంతం కావాలంటే ఏంచెయ్యాలి?

పెద్ద పనికైనా చిన్నపనికైనా ఆత్మ విశ్వాసం వుండాలి అప్పుడే విజయం సాధ్యం (తన ... డు నువ్వు రాసిన నూటొక్క ప్రశ్నలూ చదివాను ... హాపిక మెచ్చదగినది)